


కార్యక్రమంలో యువత నృత్యకేళి

# నృత్యంతో ఉల్లాసం

**● హీరో పునీత్ వ్యాఖ్య ● డ్యాన్స్ ఆన్ పోటీల గురించి వెల్లడి**

బెంగళూరు, జనవరి 29 (న్యూస్‌టుడే): ఒత్తిళ్లకు దూరంగా ఉంచి, ఉల్లాసంగా ఉండేందుకు తనకు నృత్యం సహకరిస్తుందని సినీ హీరో పునీత్ రాజ్‌కుమార్ అన్నారు. తన సోదరుడు శివరాజ్ కుమార్, నటులు అల్లు అర్జున్, శింభు, మైఖేల్ జాక్సన్‌లతో పాటు చక్కగా నృత్యం చేసేవారంతా తనకు స్ఫూర్తి అని తెలిపారు. నృత్య కళాకారుల్ని ప్రోత్సహించే దిశలో ఒక ప్రముఖ శీతల పానీయ సంస్థ 'డాన్స్ ఆన్' పేరిట ప్రకటించిన పోటీలకు పునీత్ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం సాయంత్రమిక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీల్లో విజేతలకు రూ.51 లక్షల నగదు బహుమతుల్ని అందిస్తామని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ లోని 13 నగరాల్లో పోటీలు ఉంటాయన్నారు. గత ఏడాది నిర్వహించిన పోటీలకు వచ్చిన స్పందనతో ఈసారి కూడా వీటిని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి రుచిరా జైట్లీ తెలిపారు. పునీత్, తమిళ హీరో శింభు ఫైనల్స్ పోటీల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.




పునీత్